ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -238 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 8 డిసెంబర్ 2025

## నాగరికతకు ఆత్మ భగవద్గీత

### ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం**

**బృహత్ గీతోత్సవంలో భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్**

**శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు**



ఉడుపి**డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారుమిగతా 2లో...





## ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

### డాలస్ ప్రవాసాంధ్రుల భేటీలో లోకేశ్

**ఆంధ్రులు గర్వపడేలా అభివృద్ధి**

**ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం**

**మీరు ఎన్ఆర్ఐలు కాదు.. ఎంఆర్ఐలు**

**అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీవైపే**

అమరావతి, **డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. 'గుజరాత్, ఒడిసాలో ఒకే ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో ఉండడం ఖాయం. ఆంధ్రులు గర్వపడే విధంగా అభివృద్ధిలో ముందుకెళ్తాం. విడాకులు ఉండవు.. మిస్‌ఫైర్‌లు ఉండవు.. క్రాస్ ఫైర్‌లు ఉండవు' అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...





## శాసనసభలో తీవ్రమైన లోపాలు

### స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...

**ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని,మిగతా 2లో...

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

**డిసెంబర్ 13న లియోనెల్ మెస్సీ మ్యాచ్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష**





## రూ.610 కోట్ల రిఫండ్ లు

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**

**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**

**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**

**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**

## మార్కెట్ యార్డులు బలోపేతం

**ఏఎంసీ చైర్మన్ల నిర్ణయం**

**సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక**



**అమరావతి/డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో వ్యవసాయ మార్కె ట్ యార్డుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏఎంసీ చైర్మన్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. మిగతా 2లో...

## రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం



**స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతం**

**ఇప్పటివరకు ఒక లెక్క..తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క**

**ప్రజాపాలనకు రెండేండ్లు ప్రజలకు శుభాకాంక్షలు**

**ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు**

**: సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణను భారతదేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతాలుగా ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యముండాలనీ, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిగ్గా రెండేండ్ల క్రితం తనకు ఆ ధైర్యం ఇచ్చి, తమ ఓటుతో మిగతా 2లో...

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

**విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు**

**బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ**

**నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

**ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి/డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు మిగతా 2లో...






# నాగరికతకు ఆత్మ భగవద్గీత

**(మొదటి పేజి తరువాయి)**

. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.

శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

**(మొదటి పేజి తరువాయి)**

కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# శాసనసభలో తీవ్రమైన లోపాలు

**(మొదటి పేజి తరువాయి)**

ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# మార్కెట్ యార్డులు బలోపేతం

**(మొదటి పేజి తరువాయి)**

ఆదివారం మంగళగిరిలోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యా ల యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉపాధ్యక్షులుగా కె.సుజాత రామచంద్రరాజు(భీమవరం), వై.రమాదేవి(కనిగిరి), కోగంటి బాబు(కంచికచర్ల), జి.మునిరాజు(కుప్పం), ఎం.మంగతల్లి(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా జి. అమరనాథ్ యాదవ్(పులివెందుల), కె. ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు), కోశాధికారిగా జి.వెంకట రమణ(నర్సీపట్నం), పలువురు అధికార ప్రతినిధులను, జిల్లా కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జగన్ పాలనలో తెచ్చిన విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యార్డు చైర్మన్లకు చెక్‌పవర్ కల్పించాలని, యార్డులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా వర్గీకరించినట్లే.. చైర్మన్లను కూడా గ్రేడ్‌ల వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా, స్వయంప్రతిపత్తి కల్పించాలని.. పలు తీర్మానాలు చేశారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన 'పంచసూత్రాల' పథకం వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చైర్మన్లు అభిప్రాయపడ్డారు.

# పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

### బీఎల్ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం

**అనంతగిరి /డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్ర ఎన్ని కల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్‌వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.



# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

**(మొదటి పేజి తరువాయి)**

అమెరికాలో పర్యటిస్తున్న ఆయన ఆదివారం డాలస్‌లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీహరిహర పీఠం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉందని తెలిపారు. 'ఈరోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేం తిరగని దేశాలు లేవు. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగాం. తద్వారా 16లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే 3 నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోంది' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..చంద్రబాబు ఐటీని పరిచయం చేశాక హైదరాబాద్ రూపుమారిపోయింది. ఈరోజు బెంగళూరుకు పోటీ ఇస్తోంది. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ. చంద్రబాబు ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికి అది అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా.. ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం చంద్రబాబు. కార్యకర్తలే టీడీపీ బలం. వారి త్యాగాలను గుర్తు పెట్టుకుంటాం. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య.. స్థానిక ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో నిలబడిన మంజులారెడ్డికే లోకేశ్ అండ. జై తెలుగుదేశం అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్నారు. ప్రజలు వై నాట్ 11 అన్నారు. చివరకు ఆ పార్టీని భూస్థాపితం చేశారు. అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు.. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీ వైపే చూస్తుంది. మీ ఊరి వైపు ఉంటుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు 6నెలలు, ఏడాది ముందు వచ్చి ఏ పదవీ.. డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఈ రికార్డులు తిరగరాస్తాం. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుంటూపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్ష సాధింపులకూ పాల్పడడం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. అయితే వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం. సమావేశానికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు లోకేశ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశానని, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలో ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశానని.. సుమారు 9ఏళ్లు ఇక్కడ ఉన్నానని, కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి డాలస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచీ ఈ కార్యక్రమం వరకు తనకు ఘనస్వాగతం పలకడం మరచిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే యువగళం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశాన్ని చూసిన తర్వాత టీమ్ 11కి నిద్రపట్టదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు. అమెరికాలో ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చారు. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. వారి గురించి కూడా ఆలోచించాలి. మీరు కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. 2019లో నేను మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాను. 1960 నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజాలపై ఉంది. ప్రతిపక్షంలో ఉండగా మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టమొచ్చినా ఏపీఎన్ఆర్‌టీ మీకు అండగా నిలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం

**(మొదటి పేజి తరువాయి)**

గెలుపించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేండ్లలో తెలంగాణను అన్ని రాష్ట్రాల్లో శిఖరాగ్రాన నిలిపేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు."గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతిచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారర ంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేండ్ల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకతను ఇచ్చాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు%ౌ%.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతమని తాము సరిపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత ప్రయాణం వందేండ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలనే విషయమై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోసినట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇప్పటి వరకు ఒక లెక్క "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని పేర్కొన్నారు. నిన్న, నేడు, రేపు..ఎప్పుడైనా ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమనీ, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వమనీ, వారి సహకారమే తనకు సమస్తమని తెలిపారు. తెలంగాణ తనకు తోడుగా ఉన్నంత వరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీంఫుట్‌బాల్ మ్యాచ్...

### డిసెంబర్ 13న : ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**హైదరాబాద్ /డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# రూ.610 కోట్ల రిఫండ్ లు

### ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

### ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో

### విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు

### రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు

### క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు



**ఢిల్లీ/డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు.

ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# స్పోర్టెక్ క్రీడా మహోత్సవం అంగరంగ వైభవంగా ముగింపు

**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**
పీవీకెకె ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) లో మూడు రోజుల పాటు జోష్‌గా సాగిన ఇంటర్ జూనియర్ కళాశాలల క్రీడా మహోత్సవం "స్పోర్టెక్%–%2కె25" శనివారం రాత్రితో అంగరంగ వైభవంగా ముగిసింది. ఉత్సాహభరితంగా కొనసాగిన ఈ క్రీడల్లో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ విజేతలకు పతకాలు, ట్రోఫీలు ప్రధానం చేశారు. అన్ని విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
"క్రీడలు జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి. టీమ్ వర్క్, క్రమశిక్షణ, నాయకత్వ వంటి గుణాలను క్రీడల ద్వారా నేర్చుకోవాలని తెలియజేశారు. చదువుతో పాటు క్రీడలను రెండింటినీ సమానంగా అభివృద్ధి చేసుకున్న విద్యార్థులే భవిష్యత్తులో ముందంజలో ఉంటారని సూచించారు.

**అంతర్జాతీయ స్థాయిలో రాణించే అథ్లెట్లని ప్రోత్సహించాలి**

స్పోర్టెక్%–%2కె25 ముగింపున సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా. కిషోర్ పల్లె హాజరై మాట్లాడారు.
"ప్రతి ఏటా క్రీడా వసతులను మరింత విస్తరించి, జాతీయ%–%అంతర్జాతీయ స్థాయిలో రాణించే అథ్లెట్ల తయారీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా కళాశాల ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్యం,




ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలకం" అని తెలిపారు.
కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్ బాబు మాట్లాడుతూ, "ఈ మూడు రోజులలో విద్యార్థులలో కనిపించిన ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి నిజంగా అభినందనీయమైనదన్నారు. ఇది వారికి భవిష్యత్తులో గొప్ప అనుభవంగా నిలుస్తుందని పేర్కొన్నారు.
కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్‌తో సహా పలు విభాగాల్లో పోటీలలో తమ ప్రతిభ పాటవాలతో గెలుపొందిన విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు. పీవీకే కళాశాలలో క్రీడ ఉత్సవాల సందర్భంగా పండుగ వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రో. శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా. వైభవ్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు, ఏఓ డా. మనోహర్ రెడ్డి, కన్వీనర్ లు డా.బాలసుబ్రమణ్యం, రవి కుమార్ , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. పీవీకెకె క్యాంపస్ మొత్తం విద్యార్థుల కేరింతలతో మారుమోగి, స్పోర్టెక్%–%2కె25 ముగింపు కార్యక్రమం అద్భుతంగా, సందడిగా, స్మరణీయంగా నిలిచింది.

# ముస్లిం మైనారిటీల పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ**

**మెహతాజ్ కుటుంబాన్ని పరామర్శించిన యుజెఏసీ నాయకులు**

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరంలోని ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అత్యంత ఇబ్బందులకు గురి చేస్తూ వారిని మానసికంగా క్షోభ పెడుతోందని యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగరానికి చెందిన గానుగ మెహతాజ్ ను యునైటెడ్ జేఏసీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలు బెదిరింపులతో కాలాన్ని గడుపుతున్నారని మండిపడ్డారు. లోకేష్ చెప్పిన వినని పరిస్థితి ప్రస్తుతం కొనసాగుతోందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే కూటమి ప్రభుత్వంలో న్యాయం జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డీసీఎంఎస్ చైర్మన్ దగ్గరకు వెళితే ఎమ్మెల్యే చెప్పిన వారికే ఇస్తామని చెప్పడం, ఎమ్మెల్యే దగ్గరకు వెళితే తగిన న్యాయం చేస్తామని చెప్పడం, అనంతరం లోకేష్ దగ్గరకు వెళితే తాను న్యాయం చేస్తామని చెప్పి పంపించారని తిరిగి ఎమ్మెల్యే దగ్గరకు వెళితే లోకేష్ చెబితేనే వింటాం అంటూ వారిని తిప్పుకుంటున్నారు తప్ప ఎలాంటి న్యాయం చేయకపోవడంతో వారు తీవ్ర



ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వారిని దిగజార్చారని వారు మండిపడ్డారు. బాధితులతో ఎమ్మెల్యే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని చెప్పడం అత్యంత బాధాకరమన్నారు. నారా లోకేష్ చెప్పిన కూడా వినని పరిస్థితి ప్రస్తుతం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకపోవడం పై వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బాధితురాలు తీవ్ర ఆవేదన చెంది తాను అధికార కూటమి నాయకుల వేధింపుల కారణంగానే
తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలియజేశారు.
తాము పొట్టకూటి కోసం రోడ్డుపై హోటల్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నామని కానీ తమను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి నేడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా చేశారని సెల్ఫీ వీడియో తీసుకొని ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అత్యంత బాధాకరమన్నారు. ప్రస్తుతం ఆమె నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతోందని ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను కోరినట్లు వెల్లడించారు. పొట్టకూటి కోసం రోడ్డుపై జీవనం సాగిస్తున్న వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే తప్ప ఎమ్మెల్యే వారికి న్యాయం చేయాలని ఉద్దేశం ఏమాత్రం లేదంటూ విమర్శిస్తున్నారు. ప్రస్తుతం వారి కుటుంబం ఆసుపత్రి పాలు కావడానికి కూటమి ప్రభుత్వ నేతలే ప్రధాన కారణమని వారు మండిపడ్డారు. సాధారణమైన ప్రజలను జీవించేందుకు కూడా ఇబ్బంది కలిగించే విధంగా వీరి వ్యవహార శైలి ఉందని మండిపడ్డారు. సాయి నగర్ లోని అస్రా ఆప్టికల్స్ నిర్వాహకులను కూడా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి వారిని వేధింపులకు గురిచేసారన్నారు. సామాన్య ప్రజలను జీవించేందుకు హక్కు లేదా అంటూ వారిని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు ముస్లిం మైనార్టీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**త్రీ టౌన్ సిఐ కు నగరం వాస్తు సరిలేదు**

తమకు న్యాయం చేయండి మహాప్రభు అంటూ వచ్చిన వారిని బెదిరింపులకు గురి చేస్తూ త్రీ టౌన్ సిఐ వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని మండిపడ్డారు. ఆయన గతంలో విద్యార్థిని మిస్సింగ్ కేసుకు సంబంధించి సస్పెండ్ అయ్యారని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆయనకు నగరం అచ్చుబాటు రాకపోవడం ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారిని బెదిరింపులకు గురి చేయడం పంచాయతీలు చేస్తున్న పోలీసు అధికారులపై జిల్లా ఎస్పీ దృష్టి పెట్టాలని వారు పిలుపునిచ్చారు. సామాన్య సాధారణ ప్రజల కు అండగా నిలవాల్సిన పోలీసులు, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ఇలాంటి నిరంకుశమైన పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు. జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు రహంతుల్లా, కమల్ భూషణ్, సీ పీ ఐ ఖాజా, వేముల నదీం, మహబూబ్ బాషా, జే ఎం భాష, జావీద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల ఆడహాక్ కమిటీ ఎన్నిక

**కార్మికులు పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలి**

**ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్**



**అనంతపురం (శింగనమల),డిసెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె గ్రామంలో డ్యాం రోడ్ లో ఉన్న ఆటో స్టాండ్ నందు ఆదివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి వహించినారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ ఆటో కార్మికులందరూ ఐక్యంగా నిలబడి సంక్షేమ పథకాలను సాధించుకోవాలని పేర్కొన్నారు.మోటార్ రవాణా రంగాన్ని , కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తున్న జీవో నెంబర్ 21ని ప్రభుత్వం రద్దు చేసే విధంగా పోరాడుతూ ఆటో కార్మికులందరూ క్రమశిక్షణగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఆటోలను నడపాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు, సౌకర్యాలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక లేబర్ కోడ్ లను తీసుకొని రావడం జరిగిందన్నారు. లేబర్ కోడ్ లను రద్దు చేసేందుకు జరిగే పోరాటాలలో ఆటో కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల ఆడహాక్ కమిటీ 9 మందితో ఎన్నిక చేపట్టామన్నారు. కన్వీనర్ నాగరాజు, కోకన్వీనర్లు రమణారెడ్డి, నారాయణస్వామి, సభ్యులు నాగేంద్ర, ఆది, రహమతుల్లా, పుల్లయ్య. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు దావీద్, నాగరాజు, నర్సప్ప, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**అనంతపురం జెడ్పీ, డిసెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా స్థానిక వసతి గృహంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, చక్రధర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్ భారత్ భాగంగా స్వదేశీ వస్తువులు వాడాలని దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారని అందులో భాగంగా వారికి స్వదేశీ వస్తువులు జ్ఞాపకార్థం వారికి ఇవ్వడం జరిగింది.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలు కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, క్రింద స్థాయిలో బడుగు బలహీన వర్గాలకు అందుతున్నాయా లేదా అని ప్రధాన కార్యదర్శి చర్చించారు.



# యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం కోడుమూరు అడ్‌హాక్ కమిటీ ఎన్నిక



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 7)**కర్నూలు జిల్లా, కోడుమూరు మండలంలోని స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మండల జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దండు విద్యాసాగర్, జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, జిల్లా నాయకులు వి. విజయ్‌కుమార్, జి. విజయ్‌కుమార్ హాజరయ్యారు.మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.కమిటీకి.అధ్యక్షుడిగా ఎం. లక్ష్మన్నకార్యదర్శిగా ఎం. కృష్ణఉపాధ్యక్షులుగా బి. వీరన్నసహాయ కార్యదర్శిగా కె. సురేష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దండు విద్యాసాగర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల పిల్లలకు విద్యా రాయితీలు, అక్రిడిటేషన్, హెల్త్ స్కీమ్, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి ప్రధాన సమస్యలపై చర్చ జరిగిందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం చేపట్టే పోరాటాలకు మండల జర్నలిస్టులు పూర్తి సహకారం అందించాలని కోరారు.అనంతరం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ద



# దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించండి:జిల్లా కలెక్టర్**

**జిల్లాలో అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టాం**

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి..సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు పుష్పగుచ్ఛం అందించి, కలెక్టర్ చొక్కా జేబుపై గౌరవ సూచకంగా ఆర్మీ సాయిధ దళాల పతాక నిధి స్టికర్ ను అతికించి, విరాళాన్ని అందించినందుకు, అర్హులైన మాజీ సైనికులకు భూమి కేటాయింపుకు చర్యలు చేపట్టినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప కలెక్టర్ కు వివరించగా, అందరి సహకారంతో ఈ సంవత్సరం వీలయినంత అధిక మొత్తంలో సాయుధ దళాల పతాక నిధి విరాళాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికాదళం సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన మాజీ సైనికులకు, అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టామని తెలిపారు. అంతకుముందు సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు






నిర్వహించి, విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప మాట్లాడుతూ దేశ సరిహద్దుల రక్షణలో అహర్నిశలు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి దేశ సేవ చేస్తున్న సైనికులు, అమర జవాన్లు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా మేమున్నామని, పౌర సమాజం తమ వంతుగా సైనికులకు ఇచ్చే గౌరవ సూచనగా 1949 నుండి ప్రతి ఏటా డిసెంబర్ 7 న సాయుధ దళాల పతాక నిధి దినోత్సవాన్ని భారత రక్షణ శాఖ( కేంద్రీయ సైనిక్ బోర్డు) , రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నాయని, సైనికుల స్ఫూర్తి తో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యువత సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయాలని కోరారు.మన సైనికులు, అమర వీరులకు, మాజీ సైనికులకు మన రాష్ట్ర ప్రభుత్వం, సైనిక సంక్షేమ శాఖ అండగా ఉంటోందని, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా అగ్నివీర్ స్వర్గీయ మూడ్ మురళి నాయక్ తల్లి తండ్రులకు మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 5 ఎకరాల భూమిని, 300 ల చదరపు గజాల ఇంటి స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మురళి నాయక్ సమాధిని పాల రాతితో




నిర్మించామని, సమాధి వరకు రూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డును శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వేయించారని, పుట్టపర్తిలో మురళి నాయక్ విగ్రహ ఏర్పాటుకు సైనిక సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని వివరించారు. ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ, మాజీ సైనికుల సంఘం నాయకులు విశ్వేశ్వర రావు, వీర్ నారీలు పాల్గొని సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను అందించారు. అలాగే హరే రామ హరే కృష్ణ భక్తుడు రవిశంకర్ పది వేల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. పలువురు మాజీ సైనికులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమరనాథ్, అనిల్, రమాదేవి ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No /2023/87888
సోమవారం 8 డిసెంబర్ 2025

# నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం






**ఎమ్మిగనూరు, డిసెంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**
జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం అద్భుతంగా జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప డిస్టిక్ జడ్జి మొదటి బ్యాచ్ విద్యార్థి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు, ఆయనతోపాటు పూర్వ విద్యార్థులు 150 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, ఈ కార్యక్రమం మొదటిగా జ్యోతి ప్రజ్వలన అనంతరం విగ్రహావిష్కరణ చేశారు, ఏపీజే అబ్దుల్ కలాం ,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అలాగే విద్యాలయ మొదటి ప్రిన్సిపాల్ అయిన రెడ్డప్ప గారి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు,ప్రిన్సిపాల్ రెడ్డప్ప భార్య లలితమ్మ కూడా కార్యక్రమంలో పాల్గొని రెడ్డప్ప సేవలను కొనియాడారు,పూర్వ విద్యార్థులు తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని వారి అమూల్యమైన అనుభవాలను సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు.
జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి మాట్లాడుతూ, విద్యాలయ అభివృద్ధిలో సహపడుతున్నటువంటి పూర్వ విద్యార్థులకు కృతజ్ఞత తెలుపుతూ , పూర్వ విద్యార్థులకు జూనియర్ బాయ్స్ గర్ల్స్ కు సోలార్ వాటర్ హీటర్లు అందజేశారు అలాగే ఈ సహకారం మందు ముందు కూడా కొనసాగాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్-ప్రిన్సిపాల్, అబ్దుల్ రహమాన్, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు, జగన్నాథ్, శిరీష,బసవరాజ్ ,వెంకటేష్ ,శశికిరణ్, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

## 96 శాతం హాజరు నమోదు -20 కేంద్రాల్లో సజావుగా నిర్వహణ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 7)**
జిల్లాలో నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి యస్. శ్యామ్యూల్ పాల్ తెలిపారు.
ఆదివారం కర్నూలు నగరంలోని బి-క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈఓ సందర్శించి పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.
జిల్లావ్యాప్తంగా ఈ పరీక్షకు 4,124 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 3,960 మంది హాజరయ్యారు. 164 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం హాజరు శాతం 96 శాతంగా నమోదు అయింది.
జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, కర్నూలులో 6 కేంద్రాలు, ఆదోనిలో 9 కేంద్రాలు, పత్తికొండలో 5 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో పరీక్షలు సజావుగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.
ఈ పరీక్ష కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ ఆదాయ%-%ప్రతిభ ఆధారిత స్కాలర్షిప్ పథకంలో భాగంగా నిర్వహించబడింది. 8వ తరగతి విద్యార్థులు ఈ పరీక్ష రాస్తారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి నెలా స్కాలర్షిప్ అందజేస్తారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్







**ఓబులవారిపల్లి డిసెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**
పెనగలూరు మండలం ముద్ర పల్లి గ్రామానికి చెందిన చప్పిడి శ్రీనివాసులుకు.56441 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అయన ఇంటి వద్దనే రాష్ట్ర ప్రభుత్వం విప్, రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆదివారం అందజేశారు, ,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి తో కలసి ఓబిలి గ్రామానికి చెందిన గద్వాల్ షేక్ ఖలీల్ కు 1,55,302 రూపాయలు, నారాయణ నెల్లూరు గ్రామం ఎర్ర జున్ను గారి విజయకుమార్ 42983 రూపాయలు, నారాయణ నెల్లూరు ఎగువపల్లె గ్రామానికి చెందిన వారి వెంకటకృష్ణయ్యకు 40,350 రూపాయలు, కురుగుంట్ల సుబ్రమణ్యం కు 29వేల 900 రూపాయలు, పెనగలూరు మండలం అనంత పల్లి పంచాయతీ ఏపాటి వారి పల్లిగ్రామం తిరుమల సుబ్బయ్య కు 51,087 రూపాయలు,కట్టావారిపల్లి పంచాయితీ అప్పరాజు పేట గ్రామం వల్లపు వెంకటేష్ కు 55,802 రూపాయలు, మూగావారిపల్లి గ్రామం ఉట్ల రేణు రెడ్డియ్య 96,058 రూపాయలు, మొగవారిపల్లి గ్రామానికి చెందిన చెవ్వ గంగాదేవి కి 34,900 రూపాయలు, మలిశెట్టి పెద్ద నరసింహులు కు 21వేల 25 రూపాయలు, కొండూరు పంచాయతీ చిన్న రాయి సముద్రం మంచా సుబ్బమ్మకు 52,336 రూపాయలు, ఎన్ ఆర్ పురం హరిజనవాడకు చెందిన డబ్బు రఘుపతికి 50వేల 250 రూపాయలు, సత్తుపల్లి గ్రామం ముమ్మడి లక్ష్మమ్మకు 51,309 రూపాయలు, సత్తుపల్లి గ్రామం గంధం శెట్టి మల్లేశ్వరమ్మకు39,800 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు వారి ఇరువురు ఆయా గ్రామాలకు వెళ్లి వారి స్వగృహం నందు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ
ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందించడం కూటమి ప్రభుత్వ ధ్యేయంఅని. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరంలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందిస్తున్నామన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వపు సహాయం ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకుచేరేలా మా ద్వారా నిరంతరం కృషి జరుగుతోందన్నారు అనంతరం
ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ
సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల కష్టకాలంలో నిజమైన ఆధారమని. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి నేరుగా అండగా నిలబడి సహాయం అందిస్తోందని, ప్రజల సమస్యలు పరిష్కారం అవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని. ప్రతి అర్హుడికి సహాయం చేరే విధంగా మా ప్రయత్నాలు కొనసాగుతాయిఅని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు సచివాలయ సిబ్బంది %చీణూ% కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్లో అష్టాదశ కలశ మహా పడిపూజ మహెూత్సవం





### : పారిపెల్లి శ్రవణ్ కుమార్ 18వ సారి అయ్యప్ప దీక్ష

**రాయికల్ పట్టణం డిసెంబర్ 07,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఆదివారం రోజున సాయంత్రం వర్తక సంఘం భవనంలో ప్రగతి హై స్కూల్ రోడ్లో అంగరంగ వైభవంగా బ్రహ్మశ్రీ శ్రీ పాలెపు రాము శర్మ మునుగోటి సత్యనారాయణ శర్మ వైదిక నిర్వహణలో కలశపూజ గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ అయ్యప్ప స్వామి పూజ అభిషేకం మరియు పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 18వ సారి మాల వేసుకున్న గురు స్వాములచే కలశ పూజ నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది ఇట్టి కార్యక్రమంలో గురుస్వాములు చెంగలి గంగాధర్, శ్రీరాముల సత్యనారాయణ, కైరం సత్యం, సింగని రమేష్, మచ్చ శ్రీధర్, భుఖ్య రాకేష్,సాంబార్ శ్రీనివాస్, , మచ్చ సందీప్, మచ్చ సుదర్శన్, రాచకొండ వెంకటేష్, సునీల్, జోగా గంగ రాజ%శీ%, బత్తిని బాబుగౌడ్, ఏనుగ%శీ%దుల రాజు, అనుపురం లింబాద్రిగౌడ్, మరియు కన్నె స్వాములు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఓంకారంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోనీ శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఎస్.తంగమని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆమె ఓంకార క్షేత్రానికి చేరుకోగానే ఆలయ చైర్మన్ అల్లే చెన్నారెడ్డి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు చక్రపాణిలతో కలిసి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా న్యాయ మూర్తికి వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం న్యాయమూర్తి తంగమని క్షేత్రంలోని శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి కొండపైకి వెళ్లి కొండపైన వెలిసిన పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి, సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు న్యాయమూర్తికి అన్నప్రసాద వితరణ చేశారు. ఆమె వెంట కోర్టు కానిస్టేబుల్ నాగార్జున తదితరులు ఉన్నారు.

## బాట సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



**గుత్తి డిసెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని బాట సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ముందుగా జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆలయం కమిటీ వారు ఘన స్వాగతం పలికారు బాట సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకట్ రాముడు నరసింహులు రంగస్వామి రమేష్ సుధాకర్ నాయుడు ఆలయం కమిటీ వారు పాల్గొన్నారు

## శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి సత్వరమే చర్యలు ప్రారంభించండి.






**ఓబులవారిపల్లి డిసెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**
ఇటీవల కురిసిన దిత్వ తుఫాను భారీ వర్షాలకు చిట్వేలి మండలం మైలపల్లి గ్రామపంచాయతీ రాచపల్లి వద్ద నిర్మించిన నూతన బ్రిడ్జి కోతకు గురి కొట్టుకుపోవడం జరిగింది తాకలేకుండా నిర్మించిన రోడ్డు ఈ భారీ వర్షాలకు కొట్టుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరం ఏర్పడడంతో ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మొక్క రూపానంద్ రెడ్డి కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆదివారం బ్రిడ్జిని సందర్శించి స్థానిక ప్రజలకు మరియు రవాణాకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి ఈ బ్రిడ్జి పునర్నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన కోరారు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము పర్యవేక్షణ కొనసాగిస్తామని వికాస్ రెడ్డి ఆ ప్రాంత ప్రజలకుహామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు మండలాభివృద్ధి అధికారులు రెవెన్యూ పంచాయతీ తదితర సంబంధిత అధికారులు కూటమి నాయుకులు పాల్కొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ లు సమర్పించాలి

## : ఖజానా శాఖ డెప్యూటీ డైరెక్టర్ రమణయ్య.



**గుత్తి డిసెంబర్ 07 : (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి సంవత్సరము పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ లు జనవరి నెల 2026 నుండి ఫిబ్రవరి 28 వ తేదీ లోపల సమర్పించాలని ఖజానా శాఖ డెప్యూటీ డైరెక్టర్ రమణయ్య పేర్కొన్నారు.లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ నెలలో కాని, డిసెంబర్ నెలలో కాని ముందుగా సమర్పించిన అవి ఆమోదించబడవు.పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబు బకర్ ఆధ్వర్యంలో పెన్షన ర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డెప్యూటీ డైరెక్టర్ రమణయ్య మాట్లాడుతూ పెన్షన ర్లు స్థానికంగా ఉన్నట్లయితే ఎస్.టి. ఓ కార్యాలయంలో కాని, మీ సేవా కేంద్రంలో కాని, పెన్షన్ భవనంలో కాని తమ డిజిటల్ సర్టిఫికేట్ లను సమర్పించ వచ్చును. అదే విధంగా విదేశాల్లో ఉన్న పెన్షన ర్స్ తమ డి.ఎల్.సి.లను అక్కడున్న ఎంబసీ కార్యాలయంలో(రాయబారి కార్యాలయం)సర్టిఫై చేయించుకుని ఎస్.టి.ఓ లకు విడియో కాల్ ద్వారా తెలియ జేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి, సెక్రెటరీ రామ్ మోహన్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, ఎస్.టి.ఓ సురేష్ బాబు,రిటైర్డ్ ఎస్.టి.ఓ నారాయణరెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, సుబూర్, ఫక్రుద్దీన్, శామ్యూల్, శ్యామ్ నథానియల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# ఓ మైనర్ బాలికపై అత్యాచారం

## అనంతపురంలో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం -తమకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు డిమాండ్

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జేఎన్టీయూలో ట్రిబుల్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ మైనర్ బాలికపై శింగనమల నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన అనంతపురంలో వెలుగు చూసింది. శింగనమలలో నివాసమున్న ఓ వ్యక్తి తాడిపత్రిలో నివాసమున్న ఓ మైనర్ బాలికపై మూడు రోజులుగా అత్యాచారం చేసి చివరకు పోలీసులకు దొరికారు. ఓ మైనర్ బాలిక తాడిపత్రి నుంచి జేఎన్టీయూ కళాశాలకు ప్రతిరోజు వచ్చి వెళుతుంది. ఈ క్రమంలోనే శింగనమలకు సంబంధించిన వ్యక్తితో మూడు రోజులుగా కనిపించకుండా పోయింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. డిసెంబర్ 3 న తన కూతురు మైనర్ బాలిక కనిపించకుండా పోయిందని కుటుంబ సభ్యులు కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసిన సీఐ దర్యాప్తు చేపట్టారు. డిసెంబర్ 7 ఆదివారం తాడిపత్రిలో ఉన్న విషయాన్ని పోలీసులు పసిగట్టి కేసును చేదించారు. అక్కడ నుంచి ఓ వ్యక్తిని, మైనర్ బాలికను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు.

ఈ క్రమంలో ఆదివారం కావడంతో పోలీస్ స్టేషన్లో సీఐ లేకపోవడంతో మహిళ కానిస్టేబుళ్లు కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తించారు. మీ కూతురు వేశ్య అన్నట్లు కుటుంబ సభ్యుల మోహన మాట్లాడి కించపరిచారు.

తీవ్ర మనోవేదనకు గురైన ఆ కుటుంబ వ్యక్తులు తమ గోడును వెళ్ళబుచుకున్నారు. ఓ వ్యక్తితో తమ కూతురు వెళ్లి మూడు రోజులు గడిపిన విషయాన్ని మహిళా కానిస్టేబుళ్లు పదేపదే గుచ్చి గుచ్చి చెప్పడం తీవ్ర మనోవేదనకు గురిచేసింది. పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు మీ కూతురు వేశ్య కాబట్టి అతనితో వెళ్లిందని ముఖాన చెప్పడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

అందులో భాగంగా ఆ కుటుంబ సభ్యులు ఒక వ్యక్తితో తమ మైనర్ కూతురు వెళ్లిపోవడాన్ని జీర్ణించుకోలేకపోయారు. తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తే మహిళా కానిస్టేబుళ్లు కించపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్టేషన్లో మైనర్ బాలికను మూడు రోజులుగా అత్యాచారం చేసిన వ్యక్తి తన సోదరీ అంటూ సంబోధించడం ఎంతవరకు సమంజసం. అత్యాచారం చేసిన వ్యక్తికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుళ్లు వంత పాడుతున్నారు.

ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు కుమ్మక్కై అత్యాచారం చేసిన వ్యక్తి వైపు వెన్నుదన్నుగా నిలిచారు. ఫ్రెండ్లీ పోలీస్ అని అవగాహన సదస్సులు పెట్టి నిర్వహిస్తున్న ఈ తరుణంలో ఈ సంఘటన అనంతపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. జిల్లా ఎస్పీ చొరవచూపి మైనర్ బాలికకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మూడు రోజులుగా తమ కూతురు మైనర్ బాలిక వెళ్లిందని, తమ కూతురును ఇక ఎవరు పెళ్లి చేసుకుంటారని తీవ్ర సందిగ్ధంలో ఉన్నారు. న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వస్తే ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు కలిసి తమ కూతురిదే తప్పు అన్నట్లు వ్యవహరించడం సరైనది కాదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా తమ మైనర్ బాలికను మూడు




రోజులుగా ఒక వ్యక్తి అత్యాచారం చేసి తిరిగి నాలుగు రోజులు తర్వాత తమ కూతురును పోలీస్ స్టేషన్లో తమకు అప్పగించమని వేడుకున్న కూడా మహిళా కానిస్టేబుళ్లు కరుణ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చూడడానికి అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. మైనర్ బాలికతో మాట్లాడి జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని ప్రయత్నం చేసిన కుటుంబ సభ్యుల ప్రయత్నం విఫలమైంది.

కనీసం తమ మైనర్ కూతురును మాట్లాడడానికి అవకాశం లేకుండా ఇద్దరు కానిస్టేబుల్ అడ్డుపడుతున్నారని తీవ్ర మనోభావేదన వ్యక్తం చేశారు. తమ మైనర్ కూతురుకు ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి మూడు రోజులుగా వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని విజ్ఞప్తి చేశారు.

### పోలీసులు మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేస్తారా

వన్ టౌన్ పరిధిలో మైనర్ బాలిక వ్యవహారంలో సిఐ బాధ్యతగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అందులో భాగంగా ఇద్దరు మహిళ కానిస్టేబులు కలిసి అత్యాచారం చేసిన ఓ వ్యక్తి వైపు ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు కానిస్టేబుల్ కలిసి ఓ వ్యక్తి వైపు ఉండి మాట్లాడడం సరైనది కాదని, బాధిత మైనర్ బాలిక కుటుంబం తరఫున ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

ఏది ఏమైనప్పటికీ ఓ వ్యక్తి తమ మైనర్ బాలికను అత్యాచారం చేసి వివిధ రకాలుగా తమ బిడ్డను చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు.

### తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి

కనిపించకుండా పోయిన తమ కుమార్తె మైనర్ బాలికను ఓ వ్యక్తి మూడు రోజులుగా తీసుకెళ్లి అత్యాచారం చేశాడని తమకు జిల్లా ఎస్పీ న్యాయం చేయాలని కోరారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం మైనర్ బాలిక కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళితే మహిళా కానిస్టేబుళ్లు అమర్యాదగా మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. వేశ్యతో తమ మైనర్ కూతురును జతకట్టినట్లు వారు మనోవేదన చెందారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్కు బాధితులు వస్తే పోలీసులు ఇలానే ప్రవర్తిస్తారా





అని మండిపడ్డారు. తమ కూతురును తీసుకువెళ్లిన ఓ వ్యక్తికి మహిళా పోలీసులు సపోర్ట్ చేస్తూ తమ కూతురిదే తప్పు అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ అత్యాచారం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ తమకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణ్యం అంటూ కన్నీళ్ల పర్యవంతం అయ్యారు. జిల్లా ఎస్పి చొరవ చూపి బాధితులకు న్యాయం చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# కన్నాపూర్ సర్పంచ్ పోట్టవత్తిని సతీష్ను పాలకవర్గాన్ని సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పొట్టవత్తిని సతీష్,వార్డు సభ్యులు కొత్తపెల్లి ప్రశాంత్,సందిలా పద్మ ,సంకోజీ వర్ణవి,కొంగరి లక్ష్మీనర్సు,పురాణం మోహన్,నక్క శేఖర్, తాలూకా మంజుల,మెరుగు శరత్ లు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా సతీష్ కు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి వార్డు మెంబర్లతోసహ సర్పంచ్ ముఖ్య కారణమని ఎ సమస్య ఉన్న ముందుగా సర్పంచ్ పై అధికారుల తెలుపడము కీలకం అని వ్యాఖ్యానించారు

## ఎం ల్ ఎ సంజయ్ కుమార్ ను కలిసిన
# మోతే ఏకగ్రీవ గ్రామపంచాయతీ మేంబర్లు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన పిట్ట పద్మ చందు ఒకటో వార్డ్ మెంబర్ గా మానుకలత రాములు నాలుగవ వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి జుంబర్తి శంకర్ రాజశేఖర్ రెడ్డి మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం

### -ముఖ్యఅతిథిగా టీపిసిసి వైస్ ప్రసిడెంట్ పట్లోళ్ల సంగమేశ్వర్





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 7( రిపబ్లిక్ న్యూస్)**
మండలం మర్వెల్లి గ్రామం లో ఈ రోజు ఒగ్గు శ్రీశైలం, ఒగ్గు రమేష్ గారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున పునర్వసు నక్షత్ర యుక్తి శుభలగ్న పుష్కరాంశమున శ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి ఒగ్గు కళ్యాణం అగ్నిగుండ ప్రవేశం ఒగ్గు కథలు తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద ఇంటి కార్యక్రమం భగవంతుని అనుగ్రహంతో యువత గ్రామ పెద్దల ప్రజల సంక్షేమంలో నిర్వహించబడును కావున భక్తులందరూ ఇట్టి బృహత్తరచేయగలరు కార్యక్రమంలో పాల్గొన్న ఆశీర్వద దాన్ని పొంది పునీతులు పుణ్యాత్ములు కాగలరు భగవంతు కార్యాన్ని జయప్రదం. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శివశరణ్, రాజు పటేల్, పరమేశ్వర్, జుట్టు పెద్ద నర్సింలు, పెద్దగొల్ల శంకర్, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, వివిధ గ్రామ ప్రజలు,ఒగ్గు కుటుంబ సభ్యులు మొత్తం తదితరులు పాల్గొన్నారు

# గ్రామ ప్రజలే నా బలం నా బలగం.

### మీ ఆశీర్వాదం మీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న.



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 7( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అందోల్ మండలంలోని సంగుపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపగడపకు సందర్శిస్తూ గ్రామ ప్రజలలో ముఖాముఖిగా మాట్లాడి కరపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం సమరమైన నాయకత్వం అవసరమని చెబుతూ తమ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని రామచంద్రారెడ్డి గ్రామస్తులను కోరారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు యువత మంచి స్పందన ఇవ్వగా గ్రామంలో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది.

# ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

**ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ**

**పంపనూరును రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దాం**

**అట్టహాసంగా ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం**

**రూ.30 లక్షలతో సౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ**

**క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే మనకు ప్రధానమన్న ఎమ్మెల్యే సునీత**



**అనంతపురం రాప్తాడు, డిసెంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పంపనూరు ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణానికి సమీపంలో రూ. 30 లక్షల స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో 22 సౌచాలయాల (మరుగుదొడ్ల) నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఛైర్మన్ గా వేణుగోపాల్ రెడ్డి, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నూతన పాలక మండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ఛైర్మన్ స్థానం కోసం, స్వామికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఎంతో మంది పోటీ పడ్డారన్నారు. కానీ మొదటి నుంచి స్థానికుడైన వేణుగోపాల్ రెడ్డికి ఈ అవకాశం కల్పించాలను కున్నామన్నారు. సుబ్రహ్మణ్యస్వామి అంటే అందరికీ భక్తితో పాటు భయం కూడా ఉందన్నారు. స్వామి ఎంతో మహిమగల దైవం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని.. మీ హయాంలో ఆలయ అభివృద్ధి బాగా జరగాలన్నారు. ఇక్కడికి వచ్చే వేలాది మంది భక్తులకు త్వరగా దర్శనం కావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కమిటీ వారు భోజనం పెట్టడం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఆ కమిటీ సభ్యులకు పూర్తిగా సహకరించాలన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు 30లక్షలతో సౌచాలయాల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 14. 50కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. ఈ నిధుల కోసం ముఖ్యమంత్రితో పాటు దేవాదాయశాఖ మంత్రి, ఇతర అధికారుల వద్దకు వెళ్దామని.. అంతా కలసి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్దామన్నారు. పంపనూరు బస్టాండ్ దగ్గర 6టాయిలెట్స్ నిర్మాణానికి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం మరో 12 టాయిలెట్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఈ క్షేత్రం గురించి అంతా చెప్పుకునే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలోమండల టీడీపీ కన్వీనర్ శ్రీనివాసులు, కృష్ణమోహన్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు







## ప్రజల రక్షణ వారి భద్రత ప్రధాన లక్ష్యంగా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను

# అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు... చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**





**నంద్యాల క్రైం, డిసెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నంద్యాల పరిధిలోని ఏం.ఎస్. నగర్ వెంకటాచలం కాలనీలలో, ఆత్మకూరు సబ్ డివిజన్ లోని బ్రాహ్మణకోట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోళ్లబవాపురం గ్రామం, పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టకందల గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిల్ లను,14 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

## చిన్నటేకూరు గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ

**- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే**





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారం రోజు,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ స్కూలను నాడు నేడు కింద ప్రభుత్వ స్కూలను డెవలప్మెంట్ చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ది. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మీరు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేకుండా రైతు భరోసా కేంద్రాల్లో మీ భూమిని నమోదు చేసుకుంటే మీకు నష్టం జరిగితే ఎవరి ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా మీ అకౌంట్లో వేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది. పంట నష్టపోయిన వారందరి కూడా ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో చూస్తే యూరియా కోసం రోడ్లమీద నిలబడిన పరిస్థితి.. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటను రోడ్లమీద పోసిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో చూస్తున్నాం. తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ల ముందర వాగ్దానాలు చేయడం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే పథకాలతో పాటు సూపర్ సిక్స్ ఇస్తాం అని చెప్పడం జరిగింది. ఈరోజు తెలుగుదేశం నాయకులకు ధైర్యం ఉంటే రైతుల ముందు వచ్చి మాట్లాడండి రైతులు ఆనాడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతు ఏవిందగా ఉన్నారు.. తెలుగు దేశం ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఏవిదంగా ఉందో తెలుగుదేశం నాయకులు ఒకసారి ఆలోచించాలి అని వైయస్ జగన్ మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు,ఎంపీపీ , ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల వివిధ హెూదాల్లో ఉన్నవారు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 8న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు meekosam.ap.gov.in లో నమోదు చేసుకోవచ్చు**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100ం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 8న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో **meekosam.ap.gov.in** ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## క్రెడిట్ కార్డ్ లిమిట్ పేరుతో మోసపూరిత కాల్స్

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నకిలీ కాల్స్ ద్వారా ఓటీపీ, సీవీవీ వివరాలు అడుగుతున్న మోసగాళ్లు**

**జిల్లా ప్రజలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరిక**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 7)**

క్రెడిట్ కార్డుల లిమిట్ పెంపు, కార్డ్ అప్‌గ్రేడ్ పేరుతో నకిలీ ఫోన్ కాల్స్ పెరుగుతున్నాయని, ఈ మోసాల వల్ల ప్రజలు భారీ ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీ, పాస్‌వర్డ్, సీవీవీ వంటి గోప్య వివరాలు అడగవని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించకుండా వెంటనే కట్ చేయాలని తెలిపారు.ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందాలంటే ఎలాంటి లింకులు, అప్లికేషన్లు డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. అలాగే ఎవరికీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ, సీవీవీ వెల్లడించకూడదని స్పష్టం చేశారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే **www.cybercrime.gov.in** ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే కాల్ కట్ చేసి, అధికారిక మార్గాల్లోనే బ్యాంక్ సేవలు పొందాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నడిరోడ్డులో పాతిన ఇనుప విద్యుత్తు స్తంభాలు

**ప్రయాణానికి ఇబ్బందిగా ... వాహనాలకు ఆటంకంగా**

**మసీదులో విద్యుత్ ఫోల్లకు సపోటుగా పూడ్చిన వైనం -వాలుగా ఉన్న ఫోల్లతో వాహనాలకు ముప్పు**

**విద్యుత్ అధికారులకు కనువిప్పు కానీ దృశ్యం -ఇంత నిర్లక్ష్యంగా.... ప్రాణాలతో చెలగాటమా....**





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురం అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీలో ఉన్న నేతాజీ నగర్ లో ఏళ్ల తరబడి నడిరోడ్డుపై ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్ర వాహనాలు సరే, ఇసుక ట్రాక్టర్లు, సిమెంటు పెల్లల భారీ వాహనాలు ఆ రోడ్డు గుండా వెళ్లడానికి వీలు లేకుండా నడిరోడ్డులో పూడ్చి ఉన్నాయి.ఇంత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడంతో స్థానికులను భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాకాకుండా తమకు ఏమీ పట్టనట్లు చూస్తూ వ్యవహరిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.పిల్లలు, వృద్ధులు ఆ స్తంభాలను తాగితే ప్రమాదవశాత్తు జరగరాని సంఘటన ఏదైనా జరిగితే వాటికి బాధ్యత ఎవరు వహిస్తారు. అందులోనూ ఇనుప విద్యుత్ స్తంభాలు రెండు నడిరోడ్డులో పాతుకు పోయి ఉన్నా కూడా ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. అందులో భాగంగా గడిచిన వర్షాకాలంలో, ప్రస్తుతం కూడా నేతాజీ నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మసీదు కాంపౌండ్ లో ఉన్న విద్యుత్ ఫోళ్లకు సపోర్టుగా రెండు విద్యుత్ పోలను నడిరోడ్డుపైనే పూడ్చడం ఎంతవరకు సమంజసం. రాజీవ్ కాలనీ పంచాయితీలో సీసీ రోడ్ల నిర్మాణంలో అధికారులు, కాంట్రాక్టర్లు కళ్ళు మూసుకొని విద్యుత్ ఫోళ్ల మధ్యలో సీసీ రోడ్లు వేసి చేతులు దులుపుకున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చేసుకొని సొమ్ము చేసుకుని వెళ్లిపోయారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు రోడ్డు మధ్యలో ఉన్న ఇనుప విద్యుత్ ఫోళ్లు కనిపించడం లేదా.. రోడ్డు మార్గంలో ఉన్న విద్యుత్ ఫోళ్లు పై విద్యుత్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తొలగించాల్సి ఉంది. అలా విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయకుండా తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ ఇంత నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం.

### ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే ఎవరిదీ బాధ్యత

నిత్యం రద్దీగా ఉండే నేతాజీ నగర్ మసీదు వద్ద ఇంత దారుణంగా విద్యుత్ ఫోళ్లు ను దారి మధ్యలో పూడ్చడం సరైంది కాదు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో నమాజ్ చేసుకోవడానికి అధిక సంఖ్యలో ముస్లిమ్ లు మసీదు లలో ప్రార్థనలు చేయడానికి వచ్చి వెళుతుంటారు. మసీదు ముందు ఉన్న ఖాళీ ప్రదేశంలో తమ ద్విచక్ర వాహనాలను నిలుపు తుంటారు. అందులోనూ గడిచిన వర్షాకాలంలో నమాజ్ చేసుకోవ డానికి వస్తున్నటువంటి ముస్లిమ్ లు అనేక ఇబ్బందులు పడు తున్నారు. వర్షాకాలంలోనైతే ఇనుప విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సంభవించే ప్రమాదముంది.వీటిని పసిగట్టి చర్యలు చేపట్టాల్సిన విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా విద్యుత్ అధికారులు తయా రయ్యారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాల్సి ఉంది. ఇవేవీ తమకు పట్టనట్లు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం.
ప్రమాదవశాత్తు ఏదైనా జరగగాని సంఘటన జరిగి ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరు వహిస్తారు.

### లైన్మెన్లు దొడ్డి దారిన విధులకు డుమ్మా

ఏఈలు పర్యవేక్షణ లోపం వల్లే ఏళ్ల తరబడి ఆ విద్యుత్ స్తంభాలు నడిరోడ్డులోనే ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉన్నప్పటికీ కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం లైన్మెన్ లకు సర్వసాధారణమే. ఉన్న సమస్యను చెప్తే అధికారులు స్పందించరు, వాటి ఉద్దేశంతో లైన్మెన్లు బాధ్యత మరచి వ్యవహరించారా అన్నది ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఒకవేళ సమస్య ఉందని ఏఈలకు చెబితే... ఆ ఏఈ లే తమకు ఒత్తిడి చేస్తారని ఉద్దేశంతో, ఆ లైన్మెన్లు ఏఈ లకు చెప్పకుండా సమస్యలు దాస్తున్నారనేది దీన్నిబట్టి అర్థం అవుతుంది. విద్యుత్ శాఖలో విధులు ఒత్తిడితో కూడుకున్నవే అయితే వాటిని సునాయాసంగా వ్యవహరించి విధి నిర్వహణలో సమన్వయంతో చాకచక్యంగా పనులను చేస్తున్నటువంటి లైన్మెన్లు ఎంతోమంది ఉన్నారు. మరికొందరైతే సక్రమంగా విధులను నిర్వర్తించకుండా దొడ్డి దారిన విధులకు డుమ్మా కొడుతూ ఉంటారు. విధులకు డుమ్మా కొట్టే లైన్మెన్ లపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి. ఇవేవీ చూసి చూడనట్టు ఏఈలు వ్యవహరిస్తుంటారు. ఎందుకంటే లైన్మెన్ లపై చర్యలు తీసుకుంటే సమస్యలు ఎక్కువై ఆ బాధ్యత ఏఈల పై పడుతుందనే వాటి నెపంతో ఈ అధికారులు వ్యవహరిస్తున్నారు. మరి కొంతమంది అధికారులు సక్రమంగా విధులను నిర్వర్తించకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

### విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడండి

విద్యుత్ అధికారులు సిబ్బంది కలిసి రోజువారి పనులలో నిమగ్నమై ఉంటారు. అందులో భాగంగా సమస్యాత్మకమైన ప్రదేశాలలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సిబ్బందితో కలిసి మరమ్మతులు చేయాల్సి ఉంది. అధికారులు ప్రమాదాలను అంచనా వేసి సమస్యత్మకమైన ప్రదేశాలలో చర్యలు చేపట్టాల్సి ఉంది. రోడ్లలో ప్రయాణాలకు ఇబ్బందిగా ఉన్న కూడా ఏ ఒక్క అధికారి పట్టించుకోని సందర్భం లేదు. నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ ఫోళ్లు వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. తలెత్తిన సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలి. లైన్ మెన్ నుంచి ఏఈ దాకా వివిధ దశలలో తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తుంటారు. తీవ్రమైన సమస్యలను లైన్ మెన్ లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవాల్సి ఉంది. విద్యుత్ కార్యనిర్వహణలో లైన్ మెన్ లదే కీలక పాత్ర. ఎక్కడ సమస్య ఉన్న ముందుగా లైన్ మెన్ లు అప్ర మత్తమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తారు. రాజీవ్ కాలనీ పంచాయతీలో నున్న నేతాజీ నగర్ లో విధినిర్వహణలో పనిచేస్తున్న లైన్ మెన్ లు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారో వాటికి నిదర్శనమే
ఈ చిత్రం. ఏళ్ల తరబడి కాలనీ ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నప్పటికీ పట్టించుకున్న పాపానాలు పోలేదు. ఉన్నతాధి కారులు దృష్టికి తీసుకువెళ్లిన సందర్భం లేదు. అలాగని అధికారులు ఆ సమస్యని పరిష్కరించిన పాపాన పోలేదు. విద్యుత్ శాఖలో ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి లైన్ మెన్ లు ఉండడం దురదృష్టకరం. ఏళ్ల తరబడి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్తు ఫోళ్లను తొలగించక పోగా ఇంత దారుణంగా ఉన్నారు.
విధి నిర్వహణలో అలసత్వం వీడ లేక పోతున్నారు.

### భయం గుప్పెట్లో ప్రయాణించాల్సి ఉంది

ఏళ్ల తరబడి నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ ఫోళ్లను తొలగించకుండా ఎందుకు ఉన్నారో అర్థం కాని పరిస్థితి నేతాజీ నగర్ లో ఏర్పడింది. ప్రజలు ప్రాణాలు అంటే విద్యుత్ అధికారులకు లెక్క లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి నెల విద్యుత్ బిల్లుల రీడర్ ప్రతి ఇంటికి వచ్చి విద్యుత్ బిల్లులను బిల్ ప్రింటర్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి ఇచ్చి వెళ్తుంటారు. ఈ చర్య ప్రతి నెల జరుగుతూ ఉంటుంది అయితే లైన్మెన్లు, బిల్లు రీడర్లు, విద్యుత్ అధికారులు ప్రతి పంచాయతీలో పర్యవేక్షణ నిర్వహిస్తుంటారు. అయినప్పటికీ కూడా మసీదులోనున్న ఇనుప విద్యుత్ ఫోళ్ల లకు సపోర్టుగా ఉన్న రెండు ఇనుప విద్యుత్ ఫోళ్లను తొలగించకపోవడం కాలనీవాసులు తమ ప్రాణాలను భయం గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడండి. రోడ్డు మధ్యలో ఉన్న ఫోళ్లను తొలగించండి.ఏ క్షణమైనా ప్రమాదం సంభవించొచ్చు... వీటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇనుప విద్యుత్ ఫోళ్లను తొలగించాలని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేదా అన్నదివేచి చూడాల్సిందే.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com